ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.11.06.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదం పట్ల భారత వైఖరిని అనేక దేశాలకు తెలియజెప్పిన పార్లమెంటరీ బహుళ పక్ష బృందాల తీరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.
2. భారత వ్యోమగామితో సహా నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకువెళ్లే ప్రతిష్టాత్మక axiom 4 - AX 4 మిషన్ మళ్ళీ వాయిదా పడింది.
3. 2029 నాటికి 3 లక్షల కోట్ల రూపాయల రక్షణ ఉత్పత్తి జరపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.
4. గత 11 ఏళ్లలో దేశంలో పెట్టుబడి వ్యయం గణనీయంగా 11 లక్షల 20 వేల కోట్ల రూపాయలకు చేరుకుందని కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

---------------------

**MON PM- DELEGATION MEET**

ఉగ్రవాదం పట్ల భారత్ వైఖరిని అఖిలపక్ష పార్లమెంటరీ బృందాలు ప్రపంచానికి తెలియచెప్పిన పద్ధతి తనకెంతో గర్వం కలిగించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పెహల్గాం దాడి అనంతరం ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి కల అవసరాన్ని, ఆపరేషన్ సింధూర్ గురించి వారు వివరించారని నరేంద్ర మోదీ చెప్పారు. 33 దేశాలలో గత కొద్ది వారాలలో పర్యటించి భారత్ వైఖరిని ఆయా దేశాలకు తెలియ చెప్పిన బహుళపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందాలను ప్రధానమంత్రి నిన్న కలుసుకున్నారు. శాంతికి మన దేశం కట్టుబడి ఉందన్న విషయాన్ని భారత్ తరపున తెలియచెప్పడంలో వారు ఎంతో కీలకపాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఈ పార్లమెంటరీ పార్టీ సభ్యులు తమ అనుభవాలను ప్రధానమంత్రితో పంచుకున్నారు.అమెరికాకు వెళ్లిన ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించిన కాంగ్రెస్ ఎంపీ

శశిధరూర్ దేశ సేవలో తమకు అవకాశం కల్పించినందుకు ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

--------**బైట శశిథరూర్** -------

కాగా శివసేన సభ్యుడు శ్రీకాంత్ షిండే కూడా ఉగ్రవాదంపై భారత జరుపుతున్న పోరాటానికి మిత్ర దేశాలు పూర్తిగా మద్దతు ప్రకటించాయని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ ఇప్పటికే పార్లమెంటరీ వేత్తలు, మాజీ దౌత్యవేత్తలతో కూడిన ప్రతినిధి బృందాలను కలుసుకున్నారు. అధికార కూటమికి చెందిన నలుగురు ఎంపీలు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముగ్గురు ఎంపీలు ఈ ప్రతినిధి బృందాలకు నేతృత్వం వహించారు.

**NSD**

**------------------**

## PM – INFRASTRUCTURE

తదుపరి తరం మౌలిక సదుపాయాలకు భారత్ మద్దతు ఇస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఇది స్వావలంబన భారత్ కు పునాదులు వేస్తుందని సామాజిక మాద్యమం పోస్ట్ లో పేర్కొన్నారు. గత 11 సంవత్సరాలలో ఇన్‌ఫ్రా విప్లవం జరిగిందని, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల భారత్ వృద్ధి పథం మెరుగుపడిందని ప్రధానమంత్రి అన్నారు. రైల్వేల నుండి హైవేల వరకు, ఓడరేవుల నుండి విమానాశ్రయాల వరకు, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఇన్‌ఫ్రా నెట్‌వర్క్ జీవన సౌలభ్యాన్ని, శ్రేయస్సును పెంచుతుందని నరేంద్ర మోదీ అన్నారు.

**NSD**

**------------------**

## JITENDRA - AXIOM MISSION

భారత వ్యోమగామి శుభాన్షు శుక్లాను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లే ఆక్సియమ్ మిషన్ 4 ప్రయోగం వాయిదా పడిందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్

జితేంద్ర సింగ్ తెలిపారు. ఫాల్కన్ 9 బూస్టర్ ఏడు సెకన్ల హాట్ టెస్ట్ సమయంలో ద్రవ ఆక్సిజన్ లీకేజీని కనుగొన్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. ఇస్రో, ఆక్సియమ్, స్పేస్ఎక్స్ బృందాలు కలిసి సంయుక్త సమీక్ష జరిపిన తర్వాత, ఈ సాంకేతిక సమస్యను సరిదిద్దాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి చెప్పారు.

**NSD**

------------------

**AXIOM MISSION- IAF**

కాగా ఈ సాయంత్రం అమెరికాలోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రారంభం కావలసి ఉన్న ఈ మిషన్ వాహక నౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో అంతరిక్ష యాత్రను మళ్ళీ వాయిదా వేసినట్లు స్పేస్ X సంస్థ తెలియచేసింది. చారిత్రాత్మకమైన ఈ మిషన్ లో భారత్, అమెరికా, పోలాండ్, హంగరీ దేశాలకు చెందిన నలుగురు వ్యోమగాములు 14 రోజుల శాస్త్రీయ పరిశోధన కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. అమెరికా వ్యోమగామి Peggy Whitson మిషన్ కమాండర్ గా వ్యవహరించే ఈ మిషన్ లో భాగంగా మన దేశానికి చెందిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా సభ్యుడిగా ఉన్నారు.

**NSD**

------------------

**REV.RAJNATH SINGH-DEFENCE PRODUCTION**

2029 నాటికి 3 లక్షల కోట్ల రూపాయల రక్షణ సామాగ్రి ఉత్పత్తి జరపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్ లో జాతీయ భద్రత, ఉగ్రవాదం అనే శీర్షికతో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ.... 2029 నాటికి మన దేశంలో ఎగుమతులు 50 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటాయని చెప్పారు. 2014లో వార్షికంగా 40 వేల కోట్ల రూపాయలు ఉన్న రక్షణ ఉత్పత్తి ఈనాడు రికార్డు స్థాయిలో లక్ష 30 వేల కోట్ల రూపాయలు దాటిపోయిందని ఆయన చెప్పారు. ఈ ఏడాది 1,75 వేల కోట్ల రూపాయల మేరకు రక్షణ ఉత్పత్తి సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.

రక్షణ ఎగుమతులు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2,362 కోట్లకు చేరుకున్నాయని మేడ్ ఇన్ ఇండియా రక్షణ ఉత్పత్తులు దాదాపు 100 దేశాలకు ఎగుమతి అవుతున్నామని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

**NSD**

-----------------

**SHAH - INFRA REVOLUTION**

పదకొండు సంవత్సరాల మౌలిక సదుపాయల నిర్మాణ విప్లవంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒకదాని తర్వాత ఒకటిగా ఇంజనీరింగ్ అద్భుతాలను దేశానికి అందించి తద్వారా భారతదేశాన్ని పునర్నిర్మించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కొత్తగా నిర్మించిన అత్యాధునిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రజలకు అందించి, గతంలో ఎన్నడూ చూడని వేగంతో ముమ్మరంగా వాణిజ్యం సాగడానికి ప్రభుత్వం వీలు కల్పించిందని అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్ట్ లో అన్నారు.

**NSD**

-----------------

**Ashvini Vaishnaw**

గత 11 ఏళ్లలో మన దేశంలో పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిందని, 2024-25లో 11 లక్షల 20 వేల కోట్ల రూపాయలకు చేరుకుందని కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం 11 ఏళ్ళు పూర్తీ చేసుకున్న సందర్భంగా వైష్ణవ్ ఒక ప్రత్యేక వ్యాసం రాస్తూ... గత దశాబ్దంలో భారత్ లో భౌతిక మౌలిక సదుపాయాలూ వేగంగా పెరిగాయని చెప్పారు. దాదాపు 59 వేల కిలోమీటర్ల highwayల నిర్మాణం జరిగిందనీ, 37, 500 కిలోమీటర్లకు పైగా రైలు పట్టాలు నిర్మించారని మంత్రి వివరించారు. డిజిటల్ పరివర్తన గురించి కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. మన దేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రపంచానికే గీటురాయిగా మారుతాయని, UPI, Aadhaar, DigiLocker మొదలైన వాటిపై

ఇప్పుడు అంతర్జాతీయంగా అధ్యయనం చేస్తున్నారని చెప్పారు.

**NSD**

-----------------

**PM - KABIR DAS**

సామాజిక సామరస్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప కవి, సంఘ సంస్కర్త సంత్ కబీర్ దాస్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆయనకు నివాళులు అర్పించారు. ఆయన ద్విపదాలలో సరళతరమైన గాఢమైన భావోద్వేగాలు ఉన్నాయని, అందువల్ల భారతీయ ప్రజలపై ఆయన రచనలు లోతైన ప్రభావాన్ని చూపాయని సోషల్ మీడియా పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు. సమాజంలో ఆనాడు ప్రబలంగా ఉన్న చెడు గుణాలను తొలగించడంలో ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తు ఉంటుందని ప్రధానమంత్రి చెప్పారు.

**NSD**

-----------------

**PM ODISHA VISIT**

ఈ నెల 20న ఒడిశాలో జరిగే తొలి బీజేపీ ప్రభుత్వ తొలి వార్షికోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు. రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లోని జనతా మైదానంలో ఈ మెగా వేడుక జరగనుంది. కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా ప్రభుత్వం 60 మంది ఒడిశా అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (OAS) అధికారులను నియమించింది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, ఇతర కేంద్ర మంత్రులు, పార్టీ ఉన్నతాధికారులకు తన ప్రభుత్వ తొలి వార్షికోత్సవానికి హాజరు కావాలని అధికారిక ఆహ్వానాలు అందించారు.

**NSD**

-----------------

**HAJJ - PILGRIMS**

2025 వార్షిక హజ్ యాత్ర ముగియనున్న నేపథ్యంలో, జమ్మూ కాశ్మీర్ నుండి యాత్రికుల మొదటి బ్యాచ్ ఈనెల 17న తిరిగి రావడానికి సిద్ధంగా ఉందని, J&K హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ షురుఖ్ ఖురేషి చెప్పారు. ప్రారంభ విమానంలో 178 మంది యాత్రికులను తిరిగి తీసుకువస్తారని, ఈ సంవత్సరం జమ్ము కశ్మీర్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన 3,606 మంది తిరుగు ప్రయాణం దశ ప్రారంభమవుతుందని తెలియజేశారు. "ఈ సంవత్సరం హజ్ ఊహించిన దానికంటే బాగా జరిగిందని, ముఖ్యంగా పవిత్ర స్థలాల వద్ద అందించిన సౌకర్యాలు గత సంవత్సరంతో పోలిస్తే చాలా మెరుగ్గా ఉన్నాయని చెప్పారు.

**NSD**

-----------------

**IMD - WEATHER**

ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాలలో తీవ్రమైన వేడి గాలులు వీచాయి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరిగాయి. ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లోని కొన్ని ప్రదేశాలలో రాత్రిపూట వేడి గాలులు వీస్తాయని IMD సూచించింది. కాగా తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కేరళ, మాహే, ఆంధ్రప్రదేశ్, యానాంలలో రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-----------------

Prime Minister Narendra Modi has said that he is proud of the manner in which the multi-party delegations presented India's views in various countries on the need to eradicate the menace of terrorism, following the Pahalgam terror attack and Operation Sindoor. Yesterday evening, Prime Minister hosted the members of the multi-party delegations, comprising parliamentarians and former diplomats, who travelled to 33 world capitals over the past few weeks. In social media post, Mr. Modi said that these representatives played a crucial role in elaborating India’s commitment to peace and the need to eradicate the menace of terrorism. He added that

the country is proud of the manner in which they put forward India's voice.

Congress MP Shashi Tharoor, who led the delegation to the Americas, praised Prime Minister Modi for giving an opportunity in the service of nation.

**[S/B - SHASHI THAROOR - 29 SECS]**

**<><><>**

Launch of Axiom 4 mission carrying Indian astronaut Shubhanshu Shukla to space has been postponed again due to leak of liquid oxygen in propulsion system. In a social media post, ISRO chairman V Narayanan said that the leakage was detected in the propulsion bay during the hot test which was carried out on the launch pad. Dr Narayanan said, based on the discussion on this issue by ISRO team with the experts of Axiom and SpaceX it has been decided to correct the leak and carry out necessary validation test before clearing for the launch. The Axiom 4 mission was scheduled to be launched this evening at 5.30 pm IST from NASA’s Kennedy Space Center in US.

**<><><>**

Union Minister for Information and Broadcasting, Ashvini Vaishnaw said that the capital expenditure has grown significantly in last eleven years, reaching 11.2 lakh crore rupees in 2024-25. In a special Article over the completion of 11 years of government, the Minister said that in the last decade, physical infrastructure in Bharat has grown at a rapid pace. He added that nearly 59 thousand kilometers of highways have been built, and over 37 thousand 500 kilometers of railway tracks laid.

Talking about the digital transformation, the Minister said, India’s Digital Public Infrastructure has become a global benchmark. UPI, Aadhaar, and DigiLocker are now studied globally for their scale and inclusiveness.

**<><><>**

Defence Minister Rajnath Singh has said that the government has set a target of 3 lakh crore rupees defence production by 2029. Addressing an event on the topic ‘National Security & Terrorism’, organised in Dehradun, Uttarakhand, he said that the country's exports in the sector will reach 50 thousand crore by that time. The Defence Minister underlined that the annual defence production, which was around 40 thousand crore rupees in 2014, has crossed the record figure of 1.30 lakh crore rupees. He further added that government has set a target of 1.75 lakh crore defence production by this year.

**<><><>**

**JITENDRA - AXIOM MISSION**

Minister of State for Science and Technology Dr Jitendra Singh has said that the launch of Axiom Mission 4, carrying India's astronaut Shubhanshu Shukla to the International Space Station, is postponed. In a social media post, Dr Singh said a liquid oxygen leak was detected during a seven-second hot test of Falcon 9's booster. He said that after a joint review by ISRO, Axiom and SpaceX teams, it was decided to rectify the issue and revalidate before liftoff.

**PM - KABIR DAS**

Prime Minister Narendra Modi today paid tributes to the great poet and social reformer Sant Kabir Das on his birth anniversary, who devoted his life towards social harmony. In a social media post, Mr Modi said, there is simplicity of words and depth of emotions in his couplets, due to which he has a deep impact on the Indian people. The Prime Minister highlighted that his contribution to removing the evils prevalent in society will always be remembered with reverence.

**HAJJ - PILGRIMS**

As the annual Hajj pilgrimage 2025 concludes, the first batch of pilgrims from Jammu and Kashmir is all set to return on the 17th of June. Akashvani Jammu Correspondent reports that Executive Officer J&K Haj Committee, Dr Shujhat Qureshi, said the initial flight will bring back 178 pilgrims, marking the beginning of the return phase for the 3,606 pilgrims from the region who performed the pilgrimage this year. Reflecting on the overall arrangements, Dr. Qureshi said, "This year's Hajj went better than expected. The facilities provided, especially during sacred sites, were much improved compared to last year." The Hajj 2025 formally came to an end after pilgrims completed the ritual of stoning at the three Jamarat in Mina and then left the Tent City for Makkah to perform the last obligatory Hajj ritual, Tawaf Al-Wida (farewell Tawaf), as over 1.6 million pilgrims participated in this year's Hajj. The Hajj authorities in Saudi Arabia have announced the successful conclusion of Hajj 2025, declaring it free of any security, health, or service-related incidents.

**SB DP-1 11.06.2025**

**PM - INFRASTRUCTURE**

Prime Minister Narendra Modi has emphasised that India's push for

next-gen infrastructure is powered by sustainability and long-term vision. In a social media post, Mr Modi said it is laying the foundations of a self-reliant India.

The Prime Minister said it has been eleven years of Infra Revolution, with outstanding infrastructure being added that has enhanced India's growth trajectory. He said, from railways to highways, ports to airports, India's rapidly expanding infra network is boosting ease of living and enhancing prosperity.

**<><>DIPENDRA/1023 HRS**

**SJ MP-I 11.06.2025**

**IMD - WEATHER**

Extreme heat wave has swept across most parts of Northern India, with temperatures rising above normal. Bathinda in Punjab recorded a scorching 47.6 degree Celsius yesterday, while Ganganagar in Rajasthan saw temperatures soar to 47.4 degree Celsius. The India Meteorological Department (IMD) has forecast heat wave conditions will continue in Rajasthan, Haryana, Delhi, Himachal Pradesh, Jammu and Kashmir, Madhya Pradesh, Punjab, and Uttar Pradesh for the next three days. The IMD also predicted warm night conditions at isolated places over Delhi, Chandigarh, Haryana, Punjab, and Rajasthan today.

The weather agency further said that heavy rainfall is likely over Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, Andhra Pradesh, and Yanam during the next two days.

**<><> VISHNU/0730 HRS**

**SB :: HC DP-1**
**11.06.2025**

**PM ODISHA VISIT**

Prime Minister Narendra Modi will visit Odisha on the 20th of this month to attend a grand public function marking the first anniversary of the first BJP government in the state. The mega celebration will be held at Janata Maidan in the state capital, Bhubaneswar. The Odisha government has deployed 60 Odisha Administrative Service (OAS) officers for the smooth conduct of the high-profile event. In a recent visit to Delhi, Chief Minister of Odisha Mohan Charan Majhi had extended formal invitations to the Prime Minister, Union Home Minister Amit Shah, Union Defence Minister Rajnath Singh, Union Road Transport and Highways Minister Nitin Gadkari, and BJP National President JP Nadda, along with other Union

Ministers and top party functionaries to attend the first anniversary of his government.

**<><>Prakash Dash,**

**Bhubaneswar, MAIL, 1157 HRS**

**SB DP-1 11.06.2025**

**SHAH - INFRA REVOLUTION**

Union Home Minister Amit Shah has said that the Modi Government has rebuilt Bharat by presenting the nation with one engineering marvel after another in eleven years of the Infra revolution. In a social media post, Mr Shah said the newly built state-of-the-art infrastructure projects have strengthened the unity of the nation by bringing the people closer and enabling the voluminous flow of trade and commerce at a speed never seen before.

**<><>DIPENDRA/1158 HRS**